అభినవసరస్వతి

సంపు 5 } [illegible]సాను ప్రమాదీచ సం॥ వైశాఖమాసము } సంచి 5

కృతివిమర్శనము

కలాభివర్ధని మానేజరులగు మల్లిడి సత్తిరెడ్డిగారిచేఁ బనుపఁబడి రామదేవవిజయము సాహసకరాజపుత్రము అను నీరెండు గ్రంథములును మాకార్యస్థాన మలంకరించినవి. గ్రంథకర్త పొలమూరు నివాసులగు శ్రీపాది సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. ఈరెండు గ్రంథములును, నాటకములు, ఒకటి ఉదయపురరాజపుత్రుల సాహసమును బ్రకటించునదియు మఱియొకటి శౌర్యధైర్యౌదార్యాది సకలసద్గుణభూయిష్ఠుఁడగు పంటరెడ్ల విషయముం దెలుపునదియునై యున్నవి. కవిత్వ మతిహృద్యమై చదువఁజదువఁ జవులు హెచ్చింపుచుఁ బాత్రోచితముగను రసోచితముగను నుండిన శబ్దరచనతో బండితమాననీయంబై కనుపట్టెడిని. కేవల మాంధ్రభాషాజ్ఞానశూన్యులైన యొడ్డమానుసులకుఁదప్ప సామాన్యముగాఁ బ్రేక్షకులకెల్లరకుం దేటతెల్లమగు సులభశైలిలో నుండిన యీ నాటకద్వయము నాటకసంఘములవారు ప్రదర్శనమున కవశ్యము తీసికొనఁదగినదియైయున్నది

అవధానదర్పణము.

ఇయ్యది మా॥ శ్రీ॥ నంధగిరి శేషగిరిరావుగారిచేఁ బనుపఁబడి మాకార్యస్థాన మలంకరించినది. ఆంధ్రభాషా రత్నమాలా ప్రథమరత్నము. అవధానములు నేర్వనున్నవారు ముఖ్యముగాఁ బఠించు నుద్దేశముతో విరచింపఁబడినది. గ్రంథకర్తగారు శతావధానాష్టావధానములు పలుమ నేర్చియుండుటచే స్వానుభవ ప్రకార మవధానవి

మార్గంబుఁ జూపించి యుండెను. అభ్యాసపరుల కిదియు నొకమార్గమై తోడ్పడినఁ దోడ్పడవచ్చును. ఇంకను నీగ్రంధమాలకు ద్వితీయ తృతీయరత్నములుగా జ్ఞానవతి మోహినియను గ్రంధములు బయలువెడలఁ బోవుచున్నవి. భగవదనుగ్రహమువలన వీరి యాసదుద్యమము త్వరలో లోకోపకారకమై సంపాదకులకు సంకల్పసిద్ధి యొడఁగూడునని తలంతుచు

సువర్ణముఖి.

ఇది మహారాజశ్రీ పల్లె సుబ్బారావుగారిచే రచింపఁబడిన యొక నవల, ఇందు స్త్రీలు నేర్చుకొనునీతులు చాలఁగలవు కవిత్వశైలియెట్లున్నదో యందలి పలువురిపండితుల యభిప్రాయములే చెప్పుచున్నవి. గాన మరల నేవ్రాయుట పిష్టపేషణము. పదముల కూర్పుచూడఁ బ్రయత్న సిద్ధమైనట్లు కన్పట్టుచున్నది. అంతప్రయత్నములేక తమంతఁ దాము దుముకుచుండెడి పదములనే కూర్పమొదలిడిన నీయనకవిత్వము మఱింత హృద్యముగనుండునని తలంతును వలయువారు గుంటూరులో గ్రంధకర్తకే వ్రాసి పడయవచ్చును. వెల 0-8-0

ఈక్రింది గాయత్రీధ్యాన శ్లోకములును వేంకటేశ్వరః, అను మకుటముగల శ్లోకములును ఒకదూరదేశ విద్వాంసుఁడు లిఖించిపంపెను ఇందు మొదటివి దేవనాగరలిపిలో నచ్చయియున్నవి. తక్కినవి వ్రాయఁబడియున్నవి. వీని నిందు ముద్రించుటకు హేతువు దూరదేశస్థులగు విద్వత్కవులకుఁగూడ తి॥ వెం॥ కవులయందలి యనురాగమెట్టిదో మాచదువరులకుఁ దెల్పుటకేగాక మ॥రా॥రా॥ పోచిరాజాదులు నన్నుఁ బక్షపాతిగా వ్రాయు ప్రల్లదముల నడంచుటకుఁగూడ నని యెఱుంగునది. ప్రల్లదుల వ్రాఁతలకుఁ బ్రతిపదఖండనలువ్రాసి విలువగలపత్రికలనునింపి చదువరులకు విసుగుగల్గించుట యంతభావ్యముకాదని తలఁచి యిట్టి సూక్ష్మాభిప్రాయమ్ము నాశ్రయించితిని.

శ్లో॥ పంచయజ్ఞా గృహస్థానాం ధర్మశాస్త్రే ప్రకీర్తితాః
సదృశీ పంచయజ్ఞేన గాయత్రీ నిగమప్రసూః॥ ౧
జఘానరావణంరామో జానకీప్రాణవల్లభః
యోగయుక్తమనా స్మృత్వా గాయత్రీం వేదమాతరం॥ ౨
స్వకర్మవశసంప్రాప్తాం యాంయాంయోనిం ప్రయామ్యహం
తత్రతత్రాస్తుమేస్వాంతే గాయత్రీపదపంకజం॥ ౩
మాతుస్తనరసంభూయో నపిబంతికదాచన
శుద్ధచిత్తా యేజపంతి గాయత్రీం తాం సురేశ్వరీం ౪
ఘటికావా తదర్ధంవా యావత్తిష్ఠతి జీవితం
తావదేవహి స్మర్తవ్యా గాయత్రీ మోక్షదాయినీ॥ ౫
జననంసఫలంతస్య ధన్యంతస్యహిజీవితం
సఏవసాధకశ్రేష్ఠో గాయత్రీధ్యాన తత్పరః ౬
గాయత్రీంతు సకృత్ స్మృత్వా హయమేధఫలంలభేత్
పూజయిత్వాచతాందేవీం సర్వయజ్ఞఫలంలభేత్॥ ౭
గాయత్రీ సర్వతఃపుణ్యా గాయత్రీ పరదేవతా
సా సావిత్రీచ సా వాణీ సా గౌరీ సా మహేశ్వరీ॥ ౮
ఇతి శ్రీ గౌతమగోత్రోత్పన్న రామశాస్త్రికృత గాయత్రీస్తవం,

శ్లో॥ కవిత్వంచ యశస్విత్వం ద్వయమేవ సుదుర్లభం
యాభ్యాంవిరాజతేనిత్యం కవిరాడ్వేంకటేశ్వరః॥ ౧
రోమాంకురాఃప్రజాయంతే యత్కవిత్వస్యలీలయా
సభాసదాం సభాస్థానే రాజతే వేంకటేశ్వరః॥ ౨
అగ్రణీః కవివర్యాణాం విశ్రుతానాంధురిస్థితః
రాజతేమానవిత్తేన కవిరాడ్వేంకటేశ్వరః॥ ౩
కవినాసదృశప్రజ్ఞః కవితాయాం మహీతలే
సభాస్థలీషు నిశ్శంకం రాజతే వెంకటేశ్వరః॥ ౪
ఇదంసత్య మిదంసత్య మేతత్సత్యం పునఃపునః
కవితాసారసర్వస్వం జానీతే వెంకటేశ్వరః॥ ౫

1913 సం॥ ఫ్రిబవరి **15** తేదీ కృష్ణలో మానివాసగ్రామమగు రాజాపేటగ్రామమునకు శ్రీ కొప్పరపు సోదరులలో రెండవవారు వచ్చి మాగ్రామస్థులలో కొందఱిని పద్యములు చెప్పి నుతించి తిరుపతి వెంకటేశ్వరులు వేమవరములో చేసిన యవధానము బాగుగాలేదని మహజరునామా వ్రాసికొనివచ్చి అందు వ్రాళ్లుచేయవలసినదిగా కోరి బ్రతిమాలినట్లు శంకరమంచి లక్ష్మీనారాయణశాస్త్రిగారు ప్రకటించిన మాట సత్యము. ముమ్మాటికిని సత్యము ఇటీవల శ్రీ కొప్పరపుసోదరులలో పెద్దవారు మాగ్రామమువచ్చి తమతమ్ముడు రాజాపేట రాలేదు, ఏవిధమయిన దుష్ప్రయత్నము చేయలేదు, లోనగుమాటలతో వ్రాసి యివ్వవలసినదిగా గోరెను, అందులకుగా కొందరిమీద స్తుతిపద్యములు చెప్పెను, అందులకు మోమోటపడి కొందరు వ్రాసియిచ్చిరి, పిమ్మట పెద్దమనుష్యులకు తెలిసి మందలింపగా వారు మాయుత్తరములు మాకిమ్మని నిర్బంధించిరి కాని సుబ్బరాయకవిగారు చేజిక్కిన ఝేరముగా మాటలాడజొచ్చిరి. తుదకు ఉత్తరములు మరలపుచ్చుకొని పంపివేయుట తటస్థించినది. శ్రీ సోదరకవుల కింకనేని సత్యతత్పరత్వమున్ను విద్యాభ్యాసాదరమున్ను కలుగునట్లు భగవంతుడనుగ్రహించుగాక

ఇట్లు రాజాపేట పురనివాసులు

ప్రఖ్యాదిన లచ్చయ్యవ్రాలు
పెరవలి అప్పయ్యవ్రాలు
భాగి బ్రహ్మానందంవ్రాలు
భాగి నారాయణయ్యవ్రాలు
భాగి యల్లయ్యవ్రాలు
గుంటి వీరయ్యవ్రాలు
అవ్వారు పేరయ్యవ్రాలు
వంగర వెంకటసుబ్బయ్యవ్రాలు
పెగడ రాఘవులువ్రాలు
పెగడ లొతయ్యవ్రాలు

సుబోధకమగునటుల నపభ్రంశముగ సంస్కృతమునఁ బల్కువారైరంచును
గాన గ్రాంధికాంధ్రమైనఁ బామరులకుఁ దెలియుననియు దేలుచున్నది
III పూర్వభాషయిప్పటికిఁ జాలమాఱినదనుట విశ్వసనీయముకాదు గ్రం
థద్రష్టలగువారలకీవిషయముస్పష్టము కొన్నిపదంబులు మాఱిన మా
ఱుఁగాక మాఱినంత చేమాయె? పూర్వగ్రంథభాషకును బ్రస్తుతవ్యావ
హారికభాషకును మిగులభేదములేదు ఇంకను దద్గ్రంథంబులఁదెలిసికొ
నలేని దుస్థితియాంధ్రులకుఁ బ్రాపించలేదు ఆట్టిస్థితి సంస్కర్తలనిరం
తర ప్రయత్నంబులవలనఁగల్గినఁగల్గనోపును పూర్వమున కిప్పటికిని విభ
క్తిప్రత్యయములును క్రియారూపములు మున్నగునవిభేదించినవనియు
నట్లగుటం జేసి పూర్వభాషయిప్పుడర్థంబుగాదనియనఁగాఁ జాలపదము
లిప్పుడప్రసిద్ధములైనవని (obsolete) యునట్టి వానివాడఁదగదనియు
సంస్కర్తలందురు ఇదియథార్థముకాదు. ముందు 'వానిని, అనియుం
డి రానురాను 'వానిఁ', 'వాని', 'వాణ్ణి', -నియయినదని చెప్పుదురు
'చేయుచున్నాఁడు. అనునది రాను రాను 'చేసున్నాఁడు, అని 'చేస్తు
న్నాఁడు, అనియయినదని చెప్పుదురు ఇదెంతయునసమంజసము ము
న్నుగ్రాంధికభాషయు గ్రామ్యములేక వ్యావహారిక భాషయునొక్కటే
యనిగాని లేకవానిరెంటి పృథక్స్థితి యొప్పికొన్నచో నప్పటిగ్రామ్యమె
ట్లుండెనో యిప్పటి కప్పటికెట్టిభేదముకలదో సప్రమాణముగా సంస్క
ర్తలు నుడివినఁగాని తెలిసినవారలు వారలమాటలచెవిఁబెట్టరు. మా
పక్షమున గ్రాంధికభాషయు వ్యావహారికభాషయు వేఱు వేఱనియు
గ్రాంధికభాషయిప్పటికి నప్పటికి మిగులవైరూప్యము నుబొందలేదనియు
దీనికిఁబ్రమాణము మునుపటినుండి యిప్పటికి నిలిచియున్నపుస్తకములే.

సంస్కర్తలు తమపక్షమున కుదాహరణలుగనిచ్చు పదములం గొన్నివిచారింతము:—

మున్ను "అయినన్" అనియు నిప్పుడు "అయితే" ననియుఁ జేదర్థం బునఁ బ్రయోగించుచున్నారనియుఁ గాన "అయిన" ననునది యప్రసిద్ధ మని (obsolete) సంస్కర్తలందురు సంస్కర్తలకుఁ బ్రతికూలురై గ్రాంథిక గ్రామ్యభాషావైషమ్య మన్నవారికియ్యది బాధాకరముకా దు "అయితే" అను రూపము క్రొత్తదికాదు భారతంబున సభాపర్వం బున "ఏకవస్త్రనైతేనేమి, విగతవస్త్రనైతేనేమి" అను ప్రయోగము, "నే నైతే" అనునదిసామాన్యమె యిటువంటిచోట "అయితివి + ఏని", "అయితిరి + ఏని" అయితేని "అయితే" యనియు రెండవచోట అయితి + ఏని 'అయితి + ఏని' 'అయితేని' 'అయితే' అనియు నగుచున్నవి — ఈసూత్రార్థము గ్రహింపక "అయితే" యనిసర్వకాల సర్వావస్థలలోఁ జే దర్థకమని యనుటయెంత లెస్స!

'తుడియూ రావే' 'పెట్టవే' యను ప్రయోగంబులప్రసిద్ధములని, యవి వానికిప్పుడు స్త్రీపర్యాయముగనర్థముచెప్పెదరు ఇదియనుభవ ములేక చెప్పినమాట ఇప్పటికిని బ్రాహ్మణులలో సయితము తండ్రిని, అన్ననుగూర్చి పిల్లలిట్లు పలుకుదురు — 'నాయనా అన్నంబెట్టవే' 'అ న్నయ్యనాతో రావే'

'చేయఁగా దనయులకువలయు'— ఇచట "చేయగావలయును" ననుటకు బదులట్లు చెప్పుటవలన 'వలయు'నను దాని ప్రయోగము చిత్ర మనియు నిప్పుడట్లు ప్రయోగింపరుగాన నయ్యది యిప్పుడు వర్జ్యముల ని యందురు. ఇది పద్యకావ్యములందలి యన్వయవిశేషముగాని ప్ర

యోగ్యమైన విచిత్ర్యయము కాదు. ప్రతిభాషయందును బద్ధకావ్యములందు న్వయములిట్లేయుండును.

<u>త్రోవ</u>, <u>క్రొవ్వు</u>, <u>త్రాగు</u> — ఇట్లు రేఫవిశిష్టములగాఁదన్వర్థంబులనిప్పుడు పల్కుటలేదుగాన నారూపములు పనికిరావందురు. పుస్తకములో నీయుగ్మ రూపములనేల మార్చవలయునో తెలియదయ్యె. రేఫదిష్టమైన త్రోవయున్నచో నింక రెండునాళ్ళకు 'తోవ'యని హ్రస్వము చేసినచో నట్లె ప్రయోగింపవలయును గదా? ఇట్లైన భాషకు నిల్కడయెక్కడ? ఎవని యిష్టము వచ్చినట్లు వాఁడు మార్చినచో నొక్కపదమే యనేక రూపములఁ బొంది యెవరికర్థము కాకుండును గదా!

"ప్రతి" యనుదానికి every యనునర్థము సంస్కృతమున లేదనియుఁ గాలక్రమేణ నాయర్థము వచ్చెననియుఁ జెప్పెదరు. పూర్వప్రయోగంబులు "ప్రతిదినం", "ప్రతిక్షణం" అనువానికర్థమేమొ వారు తెలియరైరి మఱి తెలుపరైరి.

'రేపు' యనుదానికి మొదటియర్థము "ఉదయము" అనియుండుద కుమారి "మఱుదినము" అనునర్థమిచ్చుచున్నది కాని పూర్వపు తెల్గు Obsolete అయినదని చెప్పెదరు. 'రేపు' అనుదానికి రెండర్థములును గలవు. మఱుదినమనుటకు భాగవతంబున "అక్కలు రావు పిల్లలకు రేపటినుండియు మేతగానమి—" అను దానిం జూడుఁడు. మఱియు నిట్టి ప్రయోగంబుల నేకములు గలవు.

"ఊరేగు" అన్నఁ జనిపోవుననునర్థమని మొదటియర్థము కాదనియుఁ గాన భాష Obsolete అనియందురు. ఇది మహావిచిత్రము. "ఊరేగు" పదమునకిప్పటికిని మేళతాళముతో నూరు తిరుగుట యను యర్థము చెల్లిపోయె ననునర్థమున గ్రంథప్రమాణము లెచ్చటను లేవు చేసు

గారి యోగ్యతనుగూర్చి గుంటూరిసీమ విశేషించి తెల్పును గాన, నీచేత్త్రప్రసంగములకిటఁ దావొసఁగఁ జాలము సోదరులు వేమవరాగ్రహారపు శతావధానము జరుగు సభకు నేవ్రా యుత్తరములు వ్రాసి పంపినట్లుగా 15 ఫిబ్రవరి 1913 సం॥ కృష్ణాపత్రికయందును, పైతేదీకించుమించుగ వెలువడిన, ఆంధ్రపత్రికయందును గొన్ని యుత్తరములను బ్రకటించియున్నారు. వానిసత్యాసత్యములను గూర్చిన యనఘుల యాశయములుగూడఁ దుట్టతుదనే చూడఁ గోరెదము ఆయాయసత్యప్రసంగములకుఁ గా శ్రీ మాసోదరు లొనర్చుచున్న పాపప్రయత్నములను గూర్చి శ్రీ పోతిరాజు కృష్ణయ్యగారు లోనగు మాతామహవర్గమువారేమి వారిగ్రామస్థులలో మఱికొందఱేమి సమ్మతింపని వారనుట కనేకలేఖలు గలవు అందొకటి యుదాహరింపఁ బడుచున్నది.

బెజవాడ ది 2—3—13

తారాపేట

వేమవరంలో త్మదర్శనముచేసికొని యున్నాను,...స్వగ్రామముకు వెళ్ళి ఆరాత్రి ట్రయినుకు బెజవాడచేరితిని,.. తమయవధానము నిరుపమానము. యింతవరకు తిరిగి మాగ్రామముకు వెళ్ళనికారణమువల్ల అచ్చటిసంగతులు కొదువలుకొదువలుగా తెలుస్తున్నవి. యేమనగా, కొప్పరపుకవులు తమఅవధానములో.. ...పంపిన వారలకున్నూ యింకా చాలామందికీ ప్రయాసపడి అవధానం పూర్తిఅయిన మరునాడు అందరికీ విందులు చేసినారు. మీమూలకముగా యెన్నడున్నూ వొప్పుకొననిఖర్చు ఆరోజు చేయవలసివచ్చినది. తరువాత ఒకవ్యాసము తయారుచేసి కాకరపర్తిలో మిమ్మును సభలో కుంటిప్రశ్నలువేసిన పిల్లకాయలకు యేలా శాస్త్రిపదం తగుల్చుకున్నారో

ఆలాగే కొప్పరంలో వారిమాట వినే స్నేహితులకున్నూ, వారిబంధువులలో నాలాయఖుగిలిగిన కొంతమందికిన్నీ కవినామములు యేర్పరచి ఆవ్యాసముక్రింద దస్కతులు పెట్టించినారు. యింకా తమకు కనుపించినవాండ్లనెల్ల దీనిక్రింద సంతకంచేయవలసినదిగా నిర్బంధం చేస్తున్నారట, వారివేలువిడిచిన మేనమామ యిదివరకు తమమీద పద్యములు వ్రాసియుండగా, అటుల వలదని మంచిబుద్ధులు గరపిన పోతరాజు కృష్ణయ్యను యీవ్యాసంక్రింద సంతకంచేయవలసినదిగా చాలా నిర్బంధించగా అతనినేర్పుకొలది తప్పించుకొని చెయ్యలేదట యీసంగతులు సదరు కృష్ణయ్య నాతో ఖుద్దున చెప్పినాడు. యింత బుద్ధులు గరపినప్పటికి అప్పటికి ముఖప్రీతితో వొప్పుకున్నట్లు వుండి తిరిగీ వెనుకటి విరోధమే ప్రధానంచేసికొనియున్నవారి మేనమామయగు మాగ్రామఅష్టావధానిని కవిద్వయంగాక యితనిని మూడవవానిగా పరిగణించుతూ వారికి మీరు యెప్పుడు యేవిధముగా గౌరవం యిచ్చేదశో ఫీలినిన్నీ మరువవలదు . . . . యేర్చూరు సుబ్బయ్య.

ఈసుబ్బయ్యగారు ప్రకృతము వ్యాపారవశమున బెజవాడలోనున్నకు శ్రీ సోదరులమాతామహగ్రామ మగు, ఏర్చూరునివాసులు, ఈయన యుత్తరములోని అష్టావధాని యింతకు మున్నుదాహరించిన పోతరాజు లక్ష్మీనరసింహముగారనుకూటసాక్ష్యవిద్వాంసుఁడు, ఇందలి పోతరాజు కృష్ణయ్యగారు అతిశయోక్తిగల స్తుతి పద్యములతో సోదరులకు నీతిగఱపిన కృష్ణయ్యగారే యని యెఱుఁగఁ దగు, పై జాబువలన శ్రీ సోదరులు పడుపాటులు కొండొక విస్పష్టపడఁగలవు. ప్రత్తిపాటి కామయ్యగారికిఁ గవినామము వీరే తగిల్చిరనియు వాఁడు వ్రాఁతే తమసొంతపావనహస్తములతోడనే వ్రాసిరనియు పైజాబులో

XLIII

ధ్వనితమగుచున్నదికదా? దీనిని బలపఱుపఁ దగు మఱికొన్ని యుత్తర ము లుదాహరింపఁ బడుచున్నవి

గుంటూరు

29—1—13

ఆంధ్రపత్రిక చూచినాను. ప్రత్తిపాటి కామేశ్వరకవి, కొప్పరపువారితల్లి, యితనిఅత్తగారు, అన్నదమ్ములబిడ్డలు, వీరికి బావమఱది యగును. వారిస్వగ్రామము సత్తెనపల్లితాలూకా దోనెమ్మలపాడు, వీరికి కవి అని తగిలించినారు కాని తెలుగుభాషను అక్షరములు యెన్ని తెలియని స్థితిలో వున్నారు. పత్రికలో వ్రాసినవ్రాతలు కొప్పరపువారు వ్రాసి ప్రత్తిపాటి ఆయనచేత దస్కతు పెట్టించినారు. అవధానం అయిన వారంరోజులలోగా వేమవరం సమీపగ్రామము రాజాపేటకు వచ్చి (సోదరకవులలో చిన్నవారు) వేమవరం అవధానం విషయమై ..మీగ్రామస్థులు వుత్తరం యివ్వవలసినదిగా అడుగుచూ "కుందమ్మ చూడవే తుమ్మెదా? మఱికందమ్మచూడవే తుమ్మెదా, యీపాటపాడినట్లు ఆగ్రామ పెద్దమనుష్యులు చెప్పినారు...వారు జల్లిసీమ, నాకాయశాస్త్రము, యింకా మరివకగ్రంథం వ్రాయుచున్నారట. బ్రహ్మశ్రీ తిరుపతివెంకటేశ్వరకవులకు కొప్పరపువారికి రాజీ కూర్చుటకై సభ చేయించెదమని వాడుకచేయుటచే ననేకులు వచ్చినట్లు వ్రాసినారు. అన్నగారుగాని మేముగాని యెప్పుడున్నూ అలాగుచేసి వుండలేదు. ఆంధ్రదేశంలో తిరుపతివెంకటేశ్వరకవుల కీర్తిచే పండితులు యితరులు వచ్చినారు కాని వారు వ్రాసినప్రకారంకాదు... వెంపటి సుబ్బయ్య.

ఈయుత్తరమువ్రాసినవారు శ్రీ భాగిచెన్నయ్యగారిసోదరులు, వెంపటివారికి దత్తులు అవధానముచేయించిన వారిలో వీరొకరు కావు

న వీరి వ్రాతయందు లోకులు పక్షపాతదోషము నాపాదింపవచ్చునుగాని యింతకు ముందు దాహరించిన మ॥రా॥రా॥ వేదూరి సుబ్బయ్యగా రనువారు శ్రీ సోదరులబంధువులే గాన వారు వ్రాసినవిషయమునకే వ్యాఖ్యానప్రాయమగు నంశములకొఱకుఁగా వీరియుత్తరమును గైకొంటిమని చదువరులెఱుఁగుదురు గాక దీనికే సంబంధించిన శ్రీ భాగి చెన్నయ్యగారి యుత్తరముకూడ నుదాహరించుచున్నారము.

...యీనెల 15 వ తారీఖున కొప్పరపు సోదరుడగు సుబ్బరాయశర్మ యీదభావచ్చి రాజాపేట గ్రామములో తనతమ్ముడు వస్తే అతనివల్ల పనికాలేదని తాను స్వయముగా బండి కట్టించుకొని బ్రహ్మశ్రీ చింతలపాటి గంగాధరశాస్త్రి అను ఆయనగారిని వెంటబెట్టికొని సదరు రాజాపేట గ్రామం ప్రవేశించి బ్రహ్మశ్రీ పోలేపద్ది నాగభూషణం గారి యింట్లో బసచేసిరి ఆపూట నాగభూషణంగారు చిలకలూరి పేటకు వెళ్ళియుండిరి. వారు వచ్చు లోపుగా ఆగ్రామకాపురస్థులగు భాగిపరదేశిగారిని, పోలేపద్ది కృష్ణయ్యగారిని, వైష్ణవులలో వకగ్రహస్తును పిలవనంపి వారిముగ్గురిని పద్యములచేత స్తుతియించి వారిమనస్సును రమింపజేసి యిదివరలో ది 15-2-13 తేదీని ప్రచురించిన కృష్ణాపత్రికలో సమాచారమును అనగా మహజర్ నామానుగురించి తమతమ్ముడగు వెంకటరమణయ్యగారు రాజాపేట గ్రామమునకు రాలేదు. అనిన్నీ తమ్మును స్తుతియించలేదనిన్నీ మొదలుగాగల సంగతులతో యీవుత్తరంలో వ్రాసినపేర్లుగలవారివల్ల వ్రాయించి దస్కతులు చేయించి పుచ్చుకున్నాడు. యింతలో పోలేపద్ది నాగభూషణంగారు చిలకలూరిపేటనుంచి వచ్చినారు, ఆయనగారిని కూడా యీవిధముగా వ్రాసి యివ్వవలెనని కోరినాడు. అందుకు ఆయన సమ్మతింపక వూరుకున్నారు. యింతలో సాయంత్రంవేళ శ్రీ నాగభూషణంగా

రు వుత్తరం వ్రాశియిస్తారు. అని చెప్పి మమ్ము నమ్మించి వుత్తరము లు వ్రాయించుకుంటిరి అని ఆముగ్గురులో వైష్ణవపిల్లవాడు తగాదా పచ్చినాడు అంతట కవిగారు మారుమాట చెప్పక వుత్తరములు తిరిగీ యివ్వక పూరుకొనిరి, అంతట వైష్ణవపిల్లవాడు వెళ్ళి తల్లిదండ్రుల తో కొప్పరపుకవిగారు నాచేత యేదో కొన్ని సంగతులతో వుత్తరం వ్రాయించుకున్నాడు నేను వ్రాశియిచ్చుటకు ముందు వారిలో కొం దరు వ్రాసియిచ్చినారు అని భ్రమపెట్టి వ్రాయించుకున్నాడు అని తల్లిదండ్రులతో చెప్పితే అంతట తల్లిదండ్రులు వచ్చి కవిగారిని అడిగి తే వుత్తరం యివ్వక చాలా సేపు నలకడ పెట్టినాడు తరువాత తల్లి దండ్రులు వూరియావత్తుమంది పెద్దమనుష్యులను తీసుకొని వచ్చి వు త్తరం యివ్వమని చాలా కవిగారిని తొందరపరచగా అప్పుడు తాను వ్రాయించుకున్న వుత్తరమును వైష్ణవపిల్లవానికి యిచ్చి వేశినాడు, తక్కిన యిద్దరు పెద్దలు కూడా అదే విధంగా తగాదా పచ్చి వుత్తర ములు తిరిగీ కవివద్దనుంచి తీసుకున్నారు.

చిత్తగించవలెను. **19-3-13.**

భాగి చెన్నయ్యవ్రాలు.

పైయుత్తరములోనిసంగతులవలన శ్రీసోదరకవులు తామిదివర లో మహాజరునామాకై చేసినప్రయత్నము మంచిది కాదని తెలిసికొ న్నట్లు ధ్రువపడుచుండుటచే నిప్పటికి శ్రీసోదరులకుఁ దమయవ్యక్తప్రవ ర్తనవలనితప్పొప్పు లాకించుక బోధపడుచున్నట్లుగా మనము భావింప వచ్చును. ఇట్లే క్రమముగా వారికి భగవంతుఁడు పశ్చాత్తాపమును గలిగించి సద్బుద్ధికిఁ దావలములుగా నొనర్చి యశఃకాములను గాఁ జేయుఁ గాక యని కోరుచుఁ బ్రకృతమున కుపక్రమించుచున్నారము.

ఇట్టియుత్తరము లెన్నేని గలవు. గ్రంథవిస్తరభీతిచే వదలుకొనుచున్నా రము. ప్రత్తిపాటికామయ్యగారినే కామేశ్వరకవిగా మార్చి నట్లు మా చదువరులెల్ల నిప్పటికేని దెలిసికొ వచ్చును దూరస్థులకుఁదప్ప కొంద రిటిసీమవారలకు నీవ్రాతలతోఁ బనియే లేదు. ఇట్లుండఁగా 1913 సం॥ ఫిబ్రవరి 26 వ తేదీ, ఆంధ్రపత్రికలో నొక రిట్లు వదరుచున్నారు.

కామేశ్వరకవి—వేంకటశాస్త్రిగారు.

వేమవరపుశతావధానమును గూర్చి కామేశ్వరకవిగారిలేఖ లో కవిఖ్యాతి మగుమీపత్రికయందు ప్రకటింపఁ బడినది మొదలు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారును వారిపక్షమువారును జేయుచున్న అల్లరికి మితి లేకుండ నున్నది, నోటికి వచ్చినకూతలు చేతికి వచ్చినవ్రాతలు, కామే శ్వరకవి లేనే లేడట, ఆవ్యాసమును కొప్పరపువారే వ్రాసి యున్నా రట, మతిభ్రష్టులైనవారి కొకహద్దా? ఒకభయమా? ఒకగౌరవమా?

ఒకసత్యవాది.

చదువరులారా? ఈ"ఒకసత్యవాది" యెవరో మీ రెఱుఁగరుక దా? మేమెఱిఁగియును వ్రాయ నేరకుంటిమి దీనితత్త్వ మాంధ్రపత్రి కాధిపతిగారే తెలుప వలెను, వారు స్వయముగా ననేకులకు వ్రాసిన యుత్తరములలో నీక్రిందివిధమున వ్రాసియున్నారు

14-2 1913

Bombay

(1) శ్రీలోకారాధ్యులైనమల్లంపల్లిమల్లికార్జునశాస్త్రిగారికి న మస్కారములు . ప్రత్తిపాటికామేశ్వరకవిగారిలేఖను నేమును ము ద్రించినపిమ్మటను జూచి యుంటిని...... ఈవ్రాతలు వైదికనియోగక క్షులఫలముగా గ్రహించ వలసి యున్నది ... ఈపిచ్చివ్రాతలవలన శ

తావధానులగారికీర్తికి కళంకము రాజాలదు... బ్రహ్మశ్రీ వేంకటేశ్వరశాస్త్రిగారి కీవిషయమై వ్రాసి యుంటిని... కా॥ నాగేశ్వరరావు

(2) మహారాజశ్రీ ప్రియమిత్రులు మట్నూరికృష్ణారావుపంతులుగారికి నమస్కారములు త॥ తాము శతావధానులగారివిషయమై ... రావుగారిపేర వ్రాసినజాబును నేను చూచితిని వారి కంత విచారమును గలిగించినంశములేమి విచారకముగా నున్నది ఈవైదికనియోగికలహము నిర్మూలముచేయుటకై ప్రయత్నింపుడు. కా॥ నాగేశ్వరరావు.

పత్రికాధిపతిగా రిట్లు తమనిర్మలహృదయము ననేకులకుఁ బ్రకటించుచున్నను నదరుఁబోతులదుష్టవ్రాఁత లాంధ్రపత్రికయందుఁ బ్రచురింపఁ బడుటకు గలహేతువు విచారణీయము, ఇందునుగూర్చి యుంతము మున్నె పూర్తిగా వివరింపఁ బడినది "తస్కరమహాశయుల" మాహాత్మ్యము గాఁ జదువరులు నిర్ణయింతురుగాక కామేశ్వరకవి తేనేఁడన్నంతలో మా "ఒకసత్యవాది" గారి కీయావేశ మెందులకో? కామయ్యయున్నను కామేశ్వరకవి తేఁడన వచ్చును, విశేషభావప్రయుక్త విశిష్టాభావము నెఱిఁగిన ప్రాజ్ఞులకుఁ గాని యాయాభావము బోధపడదు. వృథాగా నసత్యములుమాత్రము గిలుకఁ గలసత్యవాదులకుఁ గాని యథార్థవాదులకుఁ గాని పోతురాజులకుఁ గాని యోతరాజులకుఁ గాని యీమహాభావప్రసంగము తెలియదు ఇది యిట్టులుండఁగాక, ఇంతమాత్రమునకే మతిభ్రష్టులని తిట్టుటకుఁ డెంతయోగ్యుఁడో? ఆతిట్టులను దనయజమానునియెఱుక లేకుండఁ బ్రచురించుటకుఁ డెంతయోగ్యుఁడో చదువరులే నిర్ణయించుకొందురు గాక, ఈతప్పుడువ్యాసము వ్రాసిన యాంధ్రపత్రికలోనే మఱియొకరి వ్యాసము కన్పట్టుచున్నది తారతమ్యనిర్ణయమునకై యదికూడ నిందుదాహరింపఁ బడుచున్నది,

వేమవరపు శతావధానము.

అయ్యా, తిరుపతి వెంకటకవులు కొప్పరపుసోదరకవుల సభకు వచ్చెదరను కుతూహలముతో అవధానమునాటి సాయంకాల మయిదు గంటలవఱకు సభను నిలిపి యెదురుచూచుచుండిరి అప్పటికిని వారు రానందున సభను ప్రారంభించిరి. ఇదిగాక బ్ర॥ శ్రీ॥ మల్లాది సోమయాజులుగారును బ్ర॥ శ్రీ॥ మేళ్లచెర్వు శేషయ్యగారును బ్ర॥ శ్రీ॥ చావలి కృష్ణయ్యగారును, ఇందుకుగాను అవధానప్రారంభముకోజనపగలు 11 గంటలకు అన్నపానములులేకుండ గుఱ్ఱపుబండిచేసికొని కొప్పరమరి గియుండ లేదా? ఓ కామేశ్వరకవిగారూ? పైవిధమున వారుసోదరకవులను సన్మానించ దలచినప్పటికి మీ రెందుకు శాఖాభిమానములను బెట్టికొని వ్రాయుదురు, మనలో మన మిట్టిశాఖాభిమాన మనుమూర్ఖపుపట్టు వదలక యిట్టిపిచ్చిపిచ్చివ్రాతలు వ్రాసికొనుటవలననేగదా? శూద్రాదులు యజ్ఞయాగాదిక్రతువులు చేయుచు బ్రాహ్మణు లన్న ద్వేషించుచున్నారు. ఇందువలననేకదా విశ్వబ్రాహ్మణులు వచ్చి మీరెట్టిబ్రాహ్మణులు మీరెట్టిబ్రాహ్మణులు, అసలుబ్రాహ్మణులము మేమే యని చెప్పుచున్నారు.. .. అయ్యా? కామేశ్వరకవిగారూ? నేను మీ తాలూకాకు చెందినవాడను స్నేహరీత్యా చెప్పుచున్నాను, శాఖాభిమానము వదలి వేయుడు ఐకమత్యము వృద్ధియగునటుల మీమిత్రులకు బోధ చేయుడు ఇదే నాప్రార్థన.

మల్లాది సత్యనారాయణశాస్త్రులు.

“ఒకసత్యవాది” అనుప్రచ్ఛన్ననాముని వ్రాతకును దీనికిని గలతారతమ్యమును దిలకించితిరా? ప్రత్తిపాటికామయ్యగారితత్త్వము నెఱిగియు నీశాస్త్రులవారు మనకెందుల కని ఆయనను కవినాథుము

గీ॥ కలికికర్ణాంతనేత్రయుగ్మమున కలికి । చెలిమి రాజీవశబ్దప్రసిద్ధివలన
సజ్జమీనంబు లొందు జలాధికమును । గలిగియును బోర లేక భంగముల నెనసె 163

క॥ పాటలకతిలకసుమాకృతి । పాటచ్చరలలితరీతిఁ బాటిల నొప్పెడుఁ
గోటీయ వెట్టినట్లా । పాటీరసుగంధినాస భాసిలు ననఘా 164

సీ॥ మతిమతి పురి విచ్చె మాయూరపింఛిక, యుపయుక్తశ్రీఁ జెందె నంబుజంబు
చరులఁ గ్రమ్మరఁ జొచ్చెఁ జామరవ్రాతంబు, జలమధ్యమున నుండె శైవలంబు
కలఁగి భంగము నొందె గమలాప్తజావారి, వాగురుల్ గాణభావంబు నొందె
భూమి క్రిందుగఁ బాఱెఁ బోరిఁ బోరిఁ గురువేరు, తిమిరంబు గుహలలోఁ దీలువడియె

గీ॥ తేంట్లు వనపాళిపాలయి తిరుగఁ దొడఁగె । నీలములు నీరసము లయ్యె నిఖిలదిశల
నల్లనల్ల మెయిల్ వెల్లనగుచుఁ జనియె । జలజలోచన నెరులకు సాటిరాక 165

క॥ కోరకములు నఖరములు చ । కోరకములు నేత్రముల్ లకుచముల్ కుచముల్
సారసదళాయతేక్షణ । సారసరసమూర్తి మధురసారస మనఘా 166

క॥ కలరవకోకిలవీణా । కలరవములఁ గెలుచు నారీ కామినివదనం
బెలనాగముద్దునడకల । కలనాగములైన సాటి యగునే తలఁపన్ 167

ఉ॥ ఆనగు మోముచక్కఁదనమా తెలిగన్నులతళ్కుబెళ్కులా
మేనిమెఱుంగులా సొగసుమించినబిబ్బిపుగుబ్బిగుబ్బలా
కౌనువహారంగులా నడలఁ గల్గినతిన్నఁదనంబు లెన్న నే
మానినియందుఁ గాన మనుమానము మానుము మానవాధిపా 168

సీ॥ పాణిప్రవాళసంభవితప్రవాళమై, నఖరుమల్ తంత్రుల నాట్య మాడ
అనురాగ మొనరఁ దా ననురాగమునఁ గాక, కెమ్మోవి రాగమ్ము గీలుకొలుప
శ్రుతులు తా మెసరఁగూర్చుటె కాక కనుదోయి, చూపులు బెళ్కుచు శ్రుతుల నంట
తాళగతుల నేర్పు దలఁజూపుటయె కాక, తాళవృత్తత కుచద్వయము దాల్ప

గీ॥ వాణిపంచాననానటత్పాణికటక । చటులకంకణగణఘనస్వన మెసంగ
వివిధమృదుతానతానప్రవీణ యగుచు । వీణె వాయించు నెలనాగ వేడు కలర 169

క॥ అలలోలాయతలోచన । యిలలో సరిలేనినీదుశృంగారకళల్
కలలోఁ గనె రాగరసో । జ్జ్వలలోలత నేత్రములకు సౌఖ్యంబొసఁగన్ 170

సీ॥ కని యంతలోనె మేల్కని దృఢప్రేమతో, నీమీఁద నిల్చెనో నెమ్మనంబు
కోరికల్ చిగురింపఁ గొమ్మ యంతంతకు, భవదీయగుణములఁ బ్రస్తుతించె
నిదుర కంటికి రాక నెమ్మేను కృశియింప నితరవస్త్వాకాంక్ష నెనయ దయ్యె
నెడఁద లజ్జాభరం బెడలంగఁ దాపంబు, మొనయ నెంతయు బలుమూర్ఛఁ జెందె
గీ॥ నిందుమతి యేమి దెల్పుదు నందుఁ గొంద । ఱిందువదనలు భీతి గ్రందుకొనఁగ
సందడింపుచు శైత్యోపచారవిధులు । సరగ నొనరింపఁ దెలి వొందె జనవరేణ్య

క॥ వలవంత నెమ్మనంబున । బలవంతం బైన మదనబాధిత యగుచున్
వల పెంతయుఁ జింతిల్లఁగ । నలకాంత వివిశ్చలాంగి యయ్యెన్ శయ్యన్ 173

గీ॥ లతిక మదయించుకోరకప్రతతి యనఁగ । తనువున శ్రమాంబుబిందువుల్ దనియఁ గంప
మెనయఁ బులకాంకురమ్ములు మొనయ గద్గ । దస్వనంబునఁ గన్నీరు దార్కొనఁగ

ఉ॥ ఉన్నయెడన్ దదీయ సఖి యోర్తు సునంద యనంగ బ్రౌఢిమన్
గన్నమిటారి తద్విధము గాంచి నను బిలుపించి సూర్యవం
శోన్నతుఁ డౌ నజాండు మహిమోజ్జ్వలుఁ డన్నరనాథమౌళితోఁ
గన్నెవిధంబు దెల్పుమనఁగా నినుఁ గానఁగ వచ్చితిన్ నృపా 174

చ॥ అలరఁ ద్రికాలవేదిని నయజ్ఞ సునంద నిజాత్మ నిందుమ
త్యలికచ నీదుభామినిగ నబ్జభవుం డొనఁగూర్చుటల్ కడుం
దెలిసి తదీయరూపగుణధీవిభవంబులు నీ వెఱుంగఁగా
వలె నని పంపె నన్నిటు ధ్రువంబుగఁ గైకొను మాన్యపాత్మజన్ 175

సీ॥ అల్లశ్రీరామ నీకతివయై తగు నీవు పురుషోత్తమస్ఫూర్తి మెఱయుకతన
ఆసర్వమంగళ నీసతి యౌ నీవు, రాజశేఖరుఁడవై ప్రబలుకతన
ఆమంజువాణి నీభామినియౌను నీ, వజుఁ డనువిఖ్యాతి నలరుకతన
అల్లపద్మిని నీకులాంగన యౌను నీ విన, సంజ్ఞఁ గేజంబున నెనయుకతన
గీ॥ ఆమహారంభ నినుఁ జెంద నర్హ నీవు । రాజరాజకుమారత రహిఁ వహింపఁ
గలుగు పదియాఱువన్నెబంగారుతోడ । మిన్నఁ గూర్చినచందాన మేదినీశ 176

శా॥ నీరమ్యాకృతి నెమ్మదిన్ దలఁపుచున్ నిద్రావిహారంబు లా
హారంబున్ వెగ్గలై మనోభవశరవ్యాకీర్ణధారాహతిన్

దోరంబౌ కనునీరు చన్నుఁగవయందుం జాఱి జాల్వారఁ గ
న్యారత్నంబు ప్రసూనతల్పమునఁ దాపార్తిం బెసం దూలెడిన్ 177

క॥ అనుచు శివశర్మ పలికిన । యనుపమకళ్యాణహేతు వగువాక్యంబున్
విని యా రాజకుమారుం । డనియెన్ వినయప్రవీణ హర్షోత్ఫుల్లోక్తిన్ 178

ఉ॥ ధన్యుఁడ నైతి నీకరుణ దాఁకిన నోధరణీసురేంద్ర! యా
కన్యను మోహనాకృతి సుఖస్థితి నామది నిల్చె నింక నే
నన్యనృపాలపుత్త్రికల నాత్మఁ దలంప "శుభస్యశీఘ్ర"మున్
మాన్యవచఃక్రమంబున సమర్పుము తద్రమణీలలామమున్ 179

ఉ॥ సోమరి చల్లగాలికిని సూనశరాస్త్రజకీలికిన్ సుధా
ధామకళాలికిన్ బరభృతస్వనపాళికిఁ గీరశారికా
కోమలకంఠరావములు గూర్చుహళాహళికిన్ మదాళికిన్
నామదిలోన దాళఁగలనా లలనామణి వేఁగఁ గూర్పవే 180

మ॥ శ్రవణానందము గాఁగ నిందుమతి రాజద్రూపలావణ్యమున్
భవదీయోక్తుల వింటిఁ దత్సదృశలా పద్మాయతాక్షుల్ దివిన్
భువి నప్పన్నగలోకమందు నయినం బోలింపఁగా లేరటం
చు వితర్కించితి నాకొసంగు మిఁక భోజుండక్కుమారీమణిన్ 181

మ॥ అన నాభూసురవర్యుఁ డిట్లను నరేంద్రా! సంశయం బేమి భో
జనృపాలుండు స్వయంవరంబునకు నుత్సాహంబునన్ బిల్వఁబం
పు నినున్ శీఘ్రమె నిన్ వరించఁ గల దప్పూఁబోఁడి వేడ్కన్ మదీ
యన వాశీర్వచనప్రభావ మిది సత్యం బంచు నూహించుమీ 182

ఉ॥ తాళఁగఁ జాలవేని వనితామణిఁ జూపెదఁ జూడు మంచుఁ గ్రొ
మ్మొలమిపల్కుపైఁ దమకమించఁ దదాకృతి వ్రాసి చూప రా
చూలిమహాద్భుతం బెనయఁ జూచి ముదం బెసఁగన్ సుగంధతాం
బూలదుకూలదివ్యమణిభూష లొసంగెను విప్రమౌళికిన్ 183

శా॥ ఆరీతిన్ బహుమానలీల బుధవర్యా! పోయి రమ్మన్న నా
సూరిశ్రేష్ఠుఁడు తేఁతనవ్వాలయ నచ్చో వాసి రాసూనుఁడున్

నారీరత్నము నెమ్మదిఁ దలఁచి ఖిన్నం బైనమోము వ్వఁగాఁ
దేరన్ మారుఁడుపూవుటంపరగముల్ తెంపొప్పఁ బై గప్పఁగన్ 184

ఉ॥ ద్రుక్కి విరాళి జాలిఁ బడుచున్ ధరణీసురవర్యుఁ డక్కటా
యెక్కడనుండి వచ్చెనలయిందుమతీపతిసద్గుణావలుల్
చక్కఁదినంబు లేమిటికి సన్నుతిఁ జేసెఁ దదీయరూపమున్
గ్రక్కున వ్రాసి చిత్రఫలకంబు నొసంగెనె ప్రేమ మీఱఁగన్ 185

వ॥ అనుచుఁ దత్ఫలకంబు కలయం గనుంగొని 186

క॥ ఇందు మతిమంతు లెన్నఁదు । రిందుమతివిలాసగరిమ లిది గనఁగొనుచో
నంద మతిలీల వెలసె న । మందగతిన్ మరునిమాయ మదిలో డాసన్ 187

సీ॥ అద్దిరా! యొలనాగముద్దు రాజిలుమొగం, బిందునందుఁ గళంక మొందఁజేయు
జాపురే! చపలాక్షికోపుచూపులు మీఱఁ, బలుమాఱుమున్నీటఁ బడఁగఁ జేయు
మేలుగా! యలివేణివాలువెన్నెతిగొప్ప, హరినీలతతిఁ బూరిఁ గఱవఁ జేయు
మంచిది! కనకాంగిమైదీఁగె మించుల, నెపుడు నస్థిరవృత్తి నెనయఁజేయు

గీ॥ చాగురే! చానచందోయి చక్రవాక, ముల నెగరఁ గొట్టు జఘనంబు భూనితంబ
ముల మెదలనీక యెంతయుఁ జెలఁగు నూరు, లనఁటికంబాల నఱక్కించియతిశయించు

గీ కలికిచందోయి నెదిరెడికతన నేమొగంధగజకుంభపాళికిఁ గలిగెఁబెట్లు
కలిగె బంగారుబొంగరమ్ములకుఁగట్లు, కలశములకెల్లముకుమున్నె గలిగెఁగొట్లు 189

క॥ శ్రుతినీడాంతర్బహిరు । ద్గతము లయి ముఖేందుహాసకలితజ్యోత్స్నా
వితతప్రీతి న్నిలిపిన । ప్రతి లేనిచకోరకములు భామినికన్నుల్ 190

సీ॥ నీలకంధరరీతి నెఱిగొప్ప రాణించ, నధరంబు మధురిపుప్రౌఢి గాంచ
కమలోద్భవస్ఫూర్తి సుముఖంబు భరియింప, హరిలీల నూగుటా రతిశయింప
తారకహితవృత్తి గోరుచందముఁ బూన, హాసంబు చంద్రవిఖ్యాతి వెలర
గురువృత్తి వక్షోజకుంభముల్ రాణించ, సుమబాణగతి జెళ్కుచూపు లొసర

గీ॥ నతులితశ్రీవికాసంబు శ్రుతులు దాల్చు, దివ్యలీలావిశేషంబు తేజరిల్లు
నహహ! యీచామగో మేరికైనఁ గలదె, దీనితో మానవస్త్రీలు దీటు రారు 191

గీ॥ వదనవికచారవిందస ద్వాసనలకుఁ, జొక్కి నిలచినతుమ్మెద యొక్క లనఁగ
చుక్కకస్తూరిబొట్టుచే సొబగు మీఱు, కన్నుబొమ్మలు దనరు నిక్కలికి కవుర 19

సీ॥ అలక లెకప్పురా లని యన్న నేటికిఁ, గలకంఠిపలుకులు కప్పురాలె
తనువె కాంచన మని వినుతించ నేటికిఁ, గంజాక్షి నాసయుఁ గాంచనంబె
లలనచేతులు ప్రవాళము లన నేటికిఁ, నధరంబును బ్రవాళమయనఁదగదె
నాతిపొక్కిలియుఁ బున్నాగ మనఁగ నేమి, గతులయుఁ బున్నాగగతియ పొసఁగె

గీ॥ ధవళలోచనకా ననంత మన నేమి, తరుణిశుభగుణతతి యనంతగతి వెలయు
నారసి చెలియాభిరామ్యంబు లరయఁగాఁ, బరస్పరసమత్వ మెనసెఁ జిత్రంబు గాఁగ 193

క॥ అరవిందకోరకంబుల, సరవిం దగునిందుముఖికుచద్వయ మెప్పున్
నరవిందబృందమున్ దగు, శరదిందునిభాస్యవదనసంపద మెప్పున్ 194

గీ॥ వదనశశికేశశైవాలవాగధరసు, ధారసశిరోధిశంఖదోర్ద్వంద్వకల్ప
వల్లరీకుచశైలసంవాసలీల, నతివ శృంగారకలశాబ్ధి యనఁగ రాదె 195

గీ॥ తనదుసోదరుఁ డైనకందర్పుఁడలరు, నవ్యశృంగారరసపూర్ణ నాభిసరసి
గట్టునవిరించిగట్టు ప్రాస్తట్టు లౌర? జితతరంగానళులు దీనిచిన్నివళులు 196

సీ॥ ఘననీలవారియొ? యామునపయోలహరియొ? పడఁతివాలారుకీల్ జడబెడంగు
మధురసాసారమొ? మధురసాసారమొ? కలకంఠకంఠిపల్కులతెఱంగు
రాజీవమో? శరద్రాజీవమో? విదర్భకన్యాలలామకన్నవ హొరంగు
విమలకాంచనమొ? నవీనకాంచనమొ? తా తన్వినునుమేనఁ దగుమెఱుంగు

గీ॥ రంగలరు నివ్వధూశిరోరత్న మనుచు, రాజశేఖరుఁ డనురాగరస మెసంగ
మఱియుమఱియుఁ దదీయాంగసుహిమ లెంచు, నంచితంబు మనంబులో సంచలించు

సీ॥ కడవన్నెగిండ్లొకో? గజనిమ్మపండ్లొకో? సుదతీలలామవక్షోరుహములు
అలకల్పవల్లులో? యలరువేల్ జల్లులో! లోలాయతాక్షిబాహాలతికలు
మరుపేరిచక్రమో? మఱిమహోచక్రమో? చపలాక్షివర్తులజఘనసీమ
కరిరాజతుండమో? కదళీకాండమో! సారసాననకోమలోరుయుగము

గీ॥ కలశగర్భగుచ్ఛబోకో? కాహళములో, యన్నువలమిన్నజంఘిక లంచు నెంచు
మఱియుమఱియుఁ దదీయాంగసుహిమ లెంచు పంచశరతాపపరవశభావుఁ డగుచు

గీ॥ వికసదరుణారవిందముల్ వెలఁదిపదము, లందుఁగలకేసరవితాన మంగుళితతి
యలసితాగ్రమ్ములె నఖమ్ములనఁగ నిఁక, వేరె యుపమానవస్తువుల్ వెదక నేల 199

గీ॥ దీనిగుల్ఫంబు లరడలతోన పెనఁగ, మేటి మీఁగాళ్లచెలువు తాఁబేటికన్న
మట్టిపండులఁ గలకెంపుమడుఁగుసొంపు, దానినుతియింపఁ దరమె వాగ్జానికైన 200

గీ॥ అఖిలసౌందర్యశతులఁ బా నలవరించి, యలవరించినతన నేర్పు లన్ని గూర్చి
యిట్టిభామామణి నిర్మించెనేమొ దీని, సాటికొలనాఁగ గలదె ముజ్జగములందు 201

గీ॥ అనుచు ధైర్యంబు దప్పి దైన్యమునఁ జిక్కి, చక్కఁగతీవపారవశ్యఁజిక్కి రాకు
ఁగ్రిక్కిఱియ నేయఁ దూపులఁ గక్కసముగ, మిక్కుటంబైనతాపంబు నెక్కొనంగ

సీ॥ వలను జూడఁగఁ జిత్రవనజాక్షిరూపంబు, కనులపండువు గాఁగఁ గలయఁ జూచుఁ
జూచి నెమ్మదిలోన నూనాస్త్రుతాపాగ్ని, దార్కొన నిశ్చలత్వమునఁ జెందుఁ
జెంది రోమాంచముల్ సందడింపఁగ బొమ్మ, పూరంబు కొనగోర్ఁ బాఱఁజిమ్ము
జిమ్మి గద్గదికతో నెమ్మనగపింప, మూర్ఛిల్లు వైవశ్యమునువహించు

గీ॥ తెలియుఁ ఘర్మంబు హెచ్చంచు తెలిమెఱుంగు, జిలుఁగుదుప్పటికొనకొంగుచే నొఱచు
వంచతత్తడిచ్చొర పేరిమంచివయసు, రాకుమారుండు మోహాభ్రాంతుఁ దగుచు 203

ఉ॥ చిత్రముఁ జూచినంతనె విచిత్రత నెమ్మదిఁ జెందె నీమృగీ
నేత్రయథార్థరూప వది నిక్కముగాఁ గనుఁగొన్నదాఁక నా
చైత్రసఖుం డఖండసునుమాయకముల్ నిగుడించి ముంచి మా
జైత్రతకై కడంగ నిఁక జైఁప వంశంబె తదీయశౌర్యముల్ 204

సీ॥ ఏమిసేయుదుఁ జిత్రమే నిక్క మిది యందు, మతి యంచు గౌఁగిలింపఁగఁ దలంచు
అధరమో? యిది సుధామధురిమోద్ధుర మని, మోవి మోవిని జేర్చి ముద్దొనర్చు
కుచములే యివి నల్లి కుచములే యని ప్రేమఁ బల్మారు కెంగేలఁ బట్టఁగడఁగు
పదములేయివి శుభాస్పదములౌ నని సమ్మదంబొప్ప నొదఁ దాల్పనెంచు

గీ॥ కరములే యివి యనురాగకరములనుచు కరము వేడుకనుతిసముత్కరము వఱపు
తెలిసిచిత్రాంగనయటంచుఁ గళవళించు విఫలసంకల్పుఁడగుటకు వెఱఁగుగాంచు॥ 205

క॥ అలుకా? నాతో బల్కఁగ నలుకా! తొలుకారు మెఱుఁగు టిందపు నెరడాలో
బెళుకా? మిహికుందనపుం దళుకా? నీమేను నిటలతటనటదలకా॥ 206

(పాఠాంతరము.)

క॥ కలరవకులరవకోకిల। కలకలములు జళుకఁ బచ్చకపురపుఁబల్కుల్

గులుకక్ బలుకఁగదే యని । పలుకం గలకల్కిఁ జూచి పలుకం గదేఁ గుక్

సీ॥ ఖండశర్కరరుచి గాంచఁగా రాదు, ముదితా? నీ తేనెకెమ్మోవిఁ జూచి
చికిలిసింగాణివిల్ చేపట్టఁగా రాదు, పూఁబోఁడి? నీదు కన్బొమలు గాంచి
మిఱుచుటద్దము నిదానించి చూడఁగ రాదు, భామ? నీ ముద్దునెమ్మోముఁ జూచి
మేలైనపూబంతి కేలఁ బూనఁగ రాదు, తరళాక్షి? నీ కుచద్వయముఁ జూచి

గీ॥ కనినఁ బ్రతిదిన మాహారమును సమత్సు । కతయొ నింపయి యుండె వేఁకరశిఁ జూడఁ
జిత్ర మిది గన్గొనిన నింత చిత్రము గను । నెపుడు నినుఁ గూడఁగలుగునో యిందువదన

వ॥ అని యిత్త్వంబున ననన్యసామాన్యలావణ్యగణ్య యగు విదర్భభూవరేణ్య
సహోదరియందు డెందంబు నిల్పినకతంబున, 208

చ॥ వినఁడు ప్రమోదలీలఁ బృథివీవరుఁ డంపిన రాజకార్యముం
దినసరులక్ జవల్ మనవి దెల్పుకొనక్ మఱుమాటఁ బల్కఁడే
చనవరులం దలంపఁడు హుమాయిగ సారెకు వేఁటఁ బోవఁడా
జనవరనూతి యందొకటి సైఁచునె చానల నెంచువారికిన్ 209

మ॥ ఇదియేమో ధరణీతలేంద్రతనయుం డిన్నాళ్లరీతిన్ సభా
సములాహ్లాదముతోడ బ్రొమ్ముకొలిడఁగా సాహిత్యసాహిత్యసం
పదలన్ గానవినోదవైఖరుల శుంభత్రోష్ఠి వర్తించఁ డం
చు దొరల్ పల్కఁగ మందహాసకలనన్ జూచున్ దదీయాస్యముల్ 210

గీ॥ ఒకపరాకును గాక యూరక లతాంగి । మదిఁ దలంపుము విరహాబ్ధిఁ దరింప
శక్యమే? యని యెంచి యజ్జనవరేణ్య । తనయుఁ డొకనాఁడు పరిజనతతులు గొల్వ

(పంచచామరము)

లతాంగిఁ జూచునంతలో విలాసదీర్ఘ బుష్పసం
తతిస్ఫురన్మహీరుహాళిదట్ట మౌవనిన్ లస
ద్గతిం జరించుకొన్నవైపు గాదు పోదు చిత్తజా
తతాప మంచు నెంచుచున్ నితాంతయుక్తియుక్తుఁడై 212

ఉ॥ రాజకుమారశేఖరుఁడు రాజమరాళివిరాజమానపం
కేజసరస్తరంగపరిఖేలదళిస్వనకోకిలారవ

భ్రాజితకేళికావనులఁ బ్రత్యహమున్ జరియింపుచుండె నీ
రజదళాక్షి నెంతయు మదిన్మతి నెమ్మదినైన నెన్నుచున్ 218

సీ॥ ఈ కెంజిగురుటాకు లాకంజదళనేత్ర, చరణాబ్జయుగళితో సాటి యౌనె
ఈకొమ్మవిరిగుత్తు లాకొమ్మనిబ్బెంపుఁ, బటువుగుబ్బలతోడఁ బాటి యౌనె
ఈయంతికలతాంత మాయింతినునుమేని, మార్దవమహిమసామ్యంబు గనునె
ఈచెల్వపూఁదీనె లాచెల్వకెమ్మోవి, మాధుర్యగరిమకు మాఱ్ఱి యగునె

గీ॥ యనుచు వర్ణించుకొనుచు మోహమును గనుచు। జంద్రకాంతమణీమయజగతులందు
సారకర్పూగకదళికాసరణులందు। రమణ విహరింపఁ దొడఁగె భూరమణసుతుఁడు

వ॥ ఇట్లక్కుమారుండు పరిజనంబుల నంతంత నిల్వ నియమించి మించి మించిన తమకంబున గమకంబు లగుమాలూర జంబీర దాడిమీ లికుచఫలంబులు తదీయకుచకలశంబులకు సమంబులో యని నిరీక్షించుచందంబునఁ గనుంగొనుచు ననంగునియానుంగు నెచ్చెలికానికిం గట్టినదట్టంబు లగుకట్టాణిముత్తియపుఁజందువాలపొందు నాటిల్లుకుసుమితలతాసూనంబు లనూనంబు లగు భృంగసంఘంబులు వనేందిరాచికురనికురంబునకు గహనదేవతాలతాంగనలు సమర్పించినకాలాగురుధూపంబు లని వితర్కింపుచు మంజుమంజారంజిల్లుసల్లలితపల్లవంబుల నల్లనల్లనెలమావిగుజ్జుమోఁకలు కంజశరసమాగమసమయంబునఁ దదీయబలంబులు నిల్వ మాధవుండు నిర్మించినపవడంపుటోడుబిల్లలకొప్పచవికె లని వినుతింపుచు సమీరకిశోరప్రసారితసువర్ణచూర్ణవర్ణకర్ణికారరజోవికీర్ణసప్తపర్ణపర్ణంబులు పంచశరభిల్లతల్లజునకుఁ గడానిపట్టంబుల డంబులఁ జైత్రుం డొసంగుపాళులో యనఁ బచారింపుచుఁ దరుణారుణబింబవిడంబంబు లగుజపాప్రసూనంబులు నమోఘమోహాంధకారానుకారివినీలకోమలతమాలసాలనికుంజపుంజమ్ములకు మణిదీపంబులట్ల విరాజిల్లె నని మెచ్చుకొనుచుఁ గ్రొమ్మించుమించుకడానిసంచు రేకుల నిరసించు నూత్నకేతకీదళంబులు దళంబు లగువెడవిల్తువిడెంబు లని చెలంగుచుఁ గలకంఠకంఠవాళిపాళికల నాళీకబాణునికాహళు లని యూహింపుచు వివిధప్రసూననిర్గళదనర్గళమకరందబిందుధారాప్రసారణలఁ జెలువగు చెల్వచెంగల్వతమ్మికొలంకుల కెలంకులఁ గల యకలంకశశాంకమణిశిలచ్ఛాయాకలాపంబులు ప్రుటంబెగయ నటన్మరాళమాలిక లని యెన్నుచు నారికేళపాళీకదళికాప్రముఖతరునికరసాంద్రతరుచ్ఛాయల మెలంగుచు వెండియు,

ERRATA

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	4	భఫ్రుఁ	భవ్రుఁ
,,	,,	ఫుల్లాహ్వాయుం	ఫుల్లాహ్వయుం
,,	2	సారత	సారతఁ
,,	8	వర్గ	వర్ణ
,,	,,	గణికిల	గశికలు
,,	,,	స్తవనము	స్తనముగ
,,	,,	నడగిరి	నడిగిరి
7	3	ఆచటికి	అచటికి
,,	15	నముర్పణము	సమర్పణము
,,	12	కలమున	కల్ప
,,	13	ప్రభువులై	భవులైన
,,	,,	నాయుంఢసంగ	నాయుండసంగ
9	9	తుసుండు	సుతుండు
11	6	సగమాత	సమాగతి
12	12	సమ్యత్ప్రయాణ	సమ్యక్ప్రయాణ
,,	17	చూర్గ	చూర్ణ
,,	1	క్రోంప	క్రోంచ
,,	2	నోర్వమండీ	నోర్వకుసుండీ
16	8	వ్యాదించి	న్వాదించి
,,	22	వెమ వెంట	వెను వెంట
,,	28	హరిర్యక్ష	హర్యక్ష
,,	,,	వీహొహా	వీతిహొహాత్ర
,,	29	శాతివాహేంద్ర	శాత్రవాహేంద్ర

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
18	4	నొడిశెల	నొడిసెల
22	10	మించుకి	మించుకీ
24	11	పెఁచి	పెంచి
,,	16	కస్మ్మల	కశ్మల
25	4	ఘుఁడాజటిల	ఘుండాజటిలుఁ
,,	5	బూరుహంబుల	భూరుహంబుల
,,	13	వెంచుచు	పెంచుచు
,,	19	పేర్ధవి	పేర్దవి
,,	19	జ్ఞాకృ	జ్ఞాక
,,	27	రాకాక్షు	రాకాంక్షు
26	2	నిచ్చే	నిచ్చె
,,	5	శీలుశ్రైన	శీలురైన
,,	9	వచింప	వచింపు
,,	15	అనిన	అన
,,	24	ఛాయ	చాయ
,,	25	ఒకటి	ఒకట
27	12	రత్సమరోహాణము	బత్సమారోహణము
,,	14	మహాత్యము	మాహాత్మ్యము
,,	15	మూర్ధన్యుల	మూర్ధన్యుల
,,	19	ఛ్ఛట	చ్ఛట
,,	21	ఘని	ఘః
28	10	బంచె	బందె
,,	11	హ్మానాయుని	హ్మానాయుని
,,	21	దౌర్గత్య	దౌర్గత్య
29	8	వర్ధింప	వర్ణింప

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
31	4	పములు	పనులు
32	3	మాాచ	మానవ
33	22	ప్రభలల్	ప్రభలన్
35	11	పసతు	వసతు
,,	18	రణార్భుత	రణాద్భుత
,,	21	బుటు	బుట్టు
36	27	ఫుతి	పుత్రి
38	10	పుర్యా	పురయా
40	5	ఘెద	భేద
41	5	దవ్విత్సభ	విద్వత్సభ
,,	8	ఫణ	ఫణి
,,	9	భాంకరిణాం	భాంకరిణారవం
,,	,,	జనగరవం	జనగ
,,	11	చామర ఛత్ర	చామరచ్ఛత్ర
42	2	సస్మృతి	సమ్మతి
43	1	సపత్నీ	సపత్ని
,,	22	సద్గుణోన పేతుడు	సద్గుణో పేతుడు
44	13	భూము	భూమి
47	11	అపాటు	ఆపాటు
48	25	విలయాజ్ఞకిని	విలయాగ్నికిని
52	13	నూక్తులన్	సూక్తులన్
,,	23	ప్రనూపంబులన్	ప్రసూనంబులన్
53	23	నొవ్వారి	నొప్పారి
55	18	గొంతి	గొంత
56	10	అనాతి	ఆనాతి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
57	2	వర్గనకు	వర్ణనకు
58	13	నూత్ర	సూత్ర
,,	19	ముత్తయపు	ముత్తియపు
59	22	మంచ	మంచె
61	19	శాహువులఁ	బాహులఁ
,,	21	నొడ్డ	దొడ్డ
62	11	గెలు	గేలు
65	4	కేశపు	కేశవు
71	2	యలషు	యలఘు
,,	5	ఒలిచి	బిలిచి
79	15	బాణములమ	బాణములను
81	19	వరిముకి	నరిమురి
82	7	చంగట	చెంగట
,,	18	దైర్యంబుల	ధైర్యంబుల
,,	25	మసుత	మసుర
83	19	ఒవళి	బవళిం
84	8	మహి	మహీ
,,	13	రోయుండు	రాయుండు
85	2	ధవము	ధనము
86	19	బహ్వ	బ్రహ్మ
,,	22	డిచ్చా	డిచ్ఛా
89	9	పమద	ప్రమద
,,	11	పలం	ఫలం
90	6	నయ్యంభోపత్రాక్షి	నయ్యంభోజపత్రాక్షి
,,	18	పలార్థి	ఫలార్థి

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
91	17	వ్రతినిధి	ప్రతినిధి
92	9	సీళాడె	సీళ్లాడె
,,	,,	చందోపమాను	చంద్రోపమాను
,,	,,	ధెర్యమున	ధైర్యమున
,,	16	వాగ్భణితిఁ	వాగ్ఫణితిఁ
93	20	దార్ఢ్య	దార్ఢ్య
94	7	బూజింనైప	బూజింపనైతి
,,	11	సుదాంశుం	సుధాంశుం
,,	16	యజు	యనుజు
93	15	ధరించి	ధరియించి
,,	24	వీరదై	వీరధై
96	16	వ్రాసి	వ్రాలి
97	6	వినుడి	వినుఁడీ
,,	15	దెతియంగ	దెలియుంగ
102	7	తరంగిణి	తరంగిణీ
,,	16	సుతుంఢు	సుతుఁడు
106	2	దైర్య	ధైర్య
112	1	త్రప్తి	తృప్తి
,,	17	ఎచ్చటనుండ	ఎచ్చటినుండి
113	6	మహిసురులు	మహీసురులు
114	16	దైర్య	ధైర్య
115	18	మహిశుఁడు	మహీశుఁడు
117	13	విహారింబు	విహారంబు
120	9	నోడిస	నోడిన
,,	14	నజీప	నజీవ

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
,,	20	వినమత	విశోభత
,,	25	నుబ్బియు	నుబ్బియె
121	8	ఘూర్ణిలి	ఘూర్ణిల్లి
,,	23	లులువేల్పు	యిలువేల్పు
122	3	అట్టియడ	అట్టియెడ
126	23	భూ్కృతులతోడత	భూత్కృతులతోడ
128	14	బంచెఁ	బంచెదాఁ
130	12	బ్రమ్మ	బ్రహ్మ
,,	19	దంబబముల	కదంబముల
,,	20	యరదముల్ల్	యరదముల్
131	25	మిడిసన	మడిసిన
132	17	వెసఁ	నెసఁ
,,	19	రొగిఁ	రొగిఁ
,,	25	తటినులనతోడ	తటినులతోడ
134	7	ప్రహారముచఁ	ప్రహారముచఁ
,,	15	నిన్నటు	నిన్నటి
135	7	సంహారుఁడే	సంహారు డా
,,	8	ప్రచారుండగుచుడా	ప్రచారుండగుచుఁ
136	1	దెప్పను	దెప్పలను
,,	15	ఘుమఘుమాన్భటి	ఘుమఘుమాన్భటి
,,	23	దోఁకఁ	దోఁకఁ
,,	26	హృదయుండై	హృదయుఁడై
137	7	నావికలఁ	నావికుల
,,	17	సమీపఁబువ	సమీపంబున
138	8	పోలికఁ	పోలిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
,,	14	విశ్వేశ	శివవిశ్వేశ
,,	15	పారగుణ	పారగుణా
,,	16	ఘూర్ర	ఘోర
,,	23	త్ప్రాణు	త్ప్రాణుఁ
144	4	వీరుండు	వీరుఁడు
,,	21	గల్లు	గల్గు
146	25	మేకల	మేకపి
151	9	సలుకు	సలుపు
157	24	భూమివిభుఁడు	భూవిభుఁడు
162	8	వీరు లెదు లెవ్వారనుచు	వీరు లెదు లేవ్వారనుచు
167	3	కయివల్యమును	కైవల్యమును
,,	25	సంహారయికె	సంహారైక
-169	12	ఎత్తరి	ఎత్తిరి
,,	22	సముజ్జీర్ణ	సముదీర్ణ
,,	25	వరవిదారి	పరవిదారి
,,	,,	గంపు	గింపు
174	8	జూపట్టి	జూఁట్టిం
,,	22	బాహాన	హాన
187	5	ఆది	అది
,,	6	బన్నిరు	బన్నారు
,,	18	వన్నారు	పన్నారు
,,	27	బాష్ట	బాష్ప
189	24	ఒలకములను	ఫలకములను
190	8	పళ్లెరముననే	పళ్లెరముననె
193	3	విత్తకాంక్షం	విత్తికాంక్షం

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
112	3	నిర్వహించెసు	నిర్వహించెను
,,	8	చోరికుఁడకు	చోరికుఁడేను
215	2	బ్రాహణ	బ్రాహ్మణ
,,	6	జూచె తె	జూచి తె
2'5	15	చామరఛత్ర	చామరఛ్ఛత్ర
226	27	కవియుచు	కదియుచు
227	1	పుష్టిత	పుష్పిత
229	11	నలుసు	నల్వురు
232	14	క్షావులు	ద్భావులు
,,	24	నమ్మె	నిమ్మె
223	10	భాగతా	భాగవతా

విషయసూచిక

విషయము

పుట

147 బ్రహ్మనాయఁ డలరాచమల్లును సంధికిఁబంపవలెననుట

148 అలరాజు పెద్దనాయకుల యాశ్వికులు పరస్పరము కలహించుట

149 పెద్దన్న చేఁబంపఁబడిన భట్రాజు, అలరాచమల్లుతో గుఱ్ఱపుఁగాలికిఁ బెద్దన్న పేర బొమ్మకట్టఁదగదనుట

150 అలరాజు పెద్దన్నను తిరస్కరించుట

151 అలరాజు పెద్దన్నలు పోరుసేయఁగ బ్రహ్మనాయఁడు బంధువులతో నేగుట

152 బ్రహ్మనాయఁడు పెద్దన్న యలరాజుల పోరు నివారింపఁజేయుట

153 బ్రహ్మనాయఁ డలరాజు దురహంకారము గనిపెట్టి సంధికిఁ బంపనెంచుట

154 బ్రహ్మనాయఁ డలరాజును సంధికిఁబంపుటకై వీరుల నొడంబఱచుట

155 బ్రహ్మనాయఁ డలరాజును సంధికిఁబంపుటకై తల్లియగు చెల్లాంబ నడుగఁబోవుట

156 చెల్లాంబ పుత్రుని సంధికిఁ బంపఁజాలక దుఃఖించుట

157 చెల్లాంబ తుదకుఁ బుత్రుని సంధికిఁబంప నీయకొనుట

158 అలరాజును బాలుఁడును పాషాణములచే నదినిదాఁటించుటకై పందెములు పూనుట

159 అలరాజు గుఱ్ఱము మోడిపోవ బాలుఁ డతని తులసీమాల గొనుట

160 అలరాజు నలసింగరాజుతో సంధివాక్యములు చెప్పుట

161 నలసింగరాజు సంధి కొడంబడక తృణీకరించి పలుకుట

162 అలరాజు బ్రహ్మనాయని పక్షపురోహితుల బలంబు లుగ్గడించి చెప్పుట

163 నాయకురాలు రాచమల్లునకు విషాన్నము పంప వారల నియోగించుట

164 అలరాజు శివద్విజుఁడు తెచ్చిన పూబంతులు మూర్కొని విషమెక్కుట

165 అలరాజు భార్య ప్రస్థితప్రాణుండగు పతిపైఁ బడి దుఃఖించుట

166 అలరాజు భార్య తండ్రియగు నలగామరాజును దిట్టుట

167 అలరాజు దహనము

168 బ్రహ్మనాయని పక్షపువీరులెల్లరు యుద్ధసన్నద్ధులై చేరవచ్చుట

169 నాగులేటియొడ్డున నాయని సేనలు విడియుట

170 బాలుఁడు భోగసతి నేలుటకై తల్లినిఁ గోరుట

171 ఐతాంబ శిల్పులకు బొంగరములు చేయ నియోగించుట

గానసారము. రు 1-0-0.

ఈ గ్రంథము నిష్కళంక మగు సంగీతవిద్యా జ్ఞానము ను గలిగించును. గురుబోధ అక్కఱలేకయే ఎల్లరకుఁ దెలియును.

గ్రంథకర్త --చేతపూడి భగవంతరావు, బెజవాడ.

———(o)———

పండితాభిప్రాయములు.

1. శ్రీమాన్ తచ్చూరి శింగరాచార్యులుగారు, చెన్నపట్టణము.

ఈ గ్రంథము ఎల్లరయొద్ద నుండదగినది. మిక్కిలి ఉపకారి.

2. మ. రా. గరికిపర్తి కోటయ్యదేవరగారు, మచిలీపట్టణము.

ఇది ప్రతి సంగీతవిద్యార్థియు బాలశిక్షవలె జదువదగియున్నది. విద్యార్థుల, విషయమై నేను వచింప నక్కఱయుండదు.

3. బ్రహ్మశ్రీ తిరువత్తూరు త్యాగయ్యగారు, ముత్యాలపేట, మదరాసు.

ఇటీవల కొందఱు బుద్ధిశాలులు సంగీతమందు కొన్ని గ్రంథముల బ్రచురించుచువచ్చిరి గాని వానిలో దేనియందును సంగీతశాస్త్రవిషయము లింత బాహాటముగను సుబోధముగను వ్రాయబడ లేదని నా నమ్మకము.

4. Dr D S. RAMACHENDRA RAO GARU,
M.A., M.B., Ch.B., (Edinburgh).

By educating the musical tastes of the people, particularly of those who are educated, he [the author] hopes to bring force on the musicians till they be obliged to respond to the public demand. -- I am of hope that the Ganasaram will surely find a wide reading public.

5. మ. మ. రా. కొండూరు వేంకటసుబ్బారావు పంతులుగారు,
హైకోర్టువకీలు, మదరాసు.

Ganasaram is quite a novel work bristling with original ideas. I wish you God-speed in your great undertaking.

6. శ్రీమాన్ పండిత డి, గోపాలాచార్యులుగారు, A. V. S, మదరాసు.

ఈ గ్రంథ ప్రకటనముచే సంగీత సాహిత్య విద్యాసంఘముల రెంటిని జేర్ప యత్నించుచున్న తమ మహోద్యమంబునకు దోడ్పడ వెనుదీయువార లుండ రని నా నమ్మకము.

7. మ రా. పెద్దిభొట్ల వీరయ్యపంతులుగారు, బి.ఏ ,బి యల్ , బెజవాడ

If public (music) entertainments are to be modelled on the lines suggested by Mr Bhagavanta Rao, I am sure there will be greater attraction for them and music will have its proper place in *reforming our society*

8 R WILLIAMS Esquire, B A , Bezwada

He [the author] is engaged in the great work of reviving the Art and Science of Music

9. మ. రా. వేమవరపు రామదాసుపంతులుగారు, హైకోర్టు వకీలు, మదరాసు

One peculiar feature of the lectures is that they are so thoroughly popular that every layman can understand them in all their detail

C S NARAINA RAO GARU, SHIRASTADAR, Dt COURT, Masulipatam

I agree with Mr Bhagavantarao in this view as in all others a affirm that it is impossible for a human being not to be touched with music properly sung, as he puts it

11 మ. రా. ధార్వాడ వేంకటకృష్ణారావు పంతులుగారు,
హైకోర్టు వకీలు, రాజమండ్రి

I think Mr Bhagavanta Rao is the first to lodge his protest against the defects of the present day Hindu Music.

12. శ్రీమాన్ యం. నరసింహాచార్యులుగారు, బి ఏ , బి.యల్., నెల్లూరు.

It is impossible for one not to know what music is after once hearing Mr. Bhagavanta Rao's lectures. His lectures are printed (in Ganasaram) and every true lover of music ought to possess a copy of the same.

13. మ రా పి. సుబ్బయ్యపంతులుగారు, బి.ఏ.,
శ్రీ కృష్ణ గానసమాజకార్యదర్శి, వేంకటగిరి.

The lectures of Mr B Bhagavanta Rao are very instructive and full of popular and interesting illustrations, He received from the Raja of Venkatagiri and his relatives R, 200 as presents for his all round intelligence and versatility.

4. హిందూపత్రిక, *Monday July 1909.*

Mr. Bhagavanta Rao's mission is to impress on the public at large the importance of music in literature. What Mr Rao wants to do is to cultivate a taste for music in every home as it is the case in European homes With this object in view he has written a book Ganasaram The book cannot be too widely read as it treats of a subject so vitally concerning the aesthetic part of our nature

5. సత్యదూత.

ఈ గానసారగ్రంథ సాహాయ్యంబున సులభసాధ్యంబగు సంగీతవిద్యాపరిజ్ఞానంబును సాహిత్యపరులెల్లరును సంపాదించుట యనునది వీరు పూనిన గాయకసంఘసంస్కరణకార్యమునకు ప్రథమసోపానంబును, ప్రధానసాధనంబును గూడ నగుచున్నది కావున విద్యార్థులు, ఉద్యోగస్థులు, వ్యాపారులు లోనగు సాహిత్యపరులెల్లరును ఈ గానసారగ్రంథమును జదివి మేలొంది శ్రీ భగవంతరావుగారు పూనిన గాయకసంఘసంస్కరణకార్యమునకు దోడ్పడుదురుగాక యని మిక్కిలిగా గోరుచున్నాము

6. అభినవ సరస్వతి, జనేవరి, 1912.

వీరు ముందు నాటకరచనయందారితేరిన వారగుటచేత నీ గ్రంథమును జదువరులకు విసువు గలిగింపనట్లును, రసజనకంబుగ నుండునట్లును రచించిరి ఈ గ్రంథము వలన సంగీతసాహిత్యసంఘములు రెండింటికి నుపయోగకరమైనది కావున గాయకులును, గానమెఱుఁగని కేవల సాహిత్యపరులును గూడ దీనిం జదివి మేలువడయుటయగాక దేశోపకారులును అగుదురని కోరుచున్నాము

———o———

"Circars" Educational Press, Bezwada 56 12.